# పిల్లలకు విద్య ఎంతో ముఖ్యమో ఆటలు కూడా అంతే ప్రాముఖ్యం

## -మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







**మహేశ్వరం, మే 06,(ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్పేట్ సర్కిల్ పెద్ద చెరువు వద్ద నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ సమ్మర్ క్యాంప్‌ను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పిల్లలకు విద్య ఎంత ముఖ్యమో, ఆటలు కూడా అంతే ప్రాముఖ్యత కలిగినవని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలు కూడా ముందుకు తెచ్చారు. ముఖ్యంగా చెరువుల డీసిల్టింగ్ చేపట్టడం ద్వారా వర్షాకాలంలో నీటిని నిల్వ చేసుకోవచ్చని, భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని పేర్కొన్నారు. చెరువుల చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌లకు సరైన మెయింటెనెన్స్ అవసరమని సూచించారు. అలాగే కాలనీల్లో ఖాళీ స్థలాలను పార్కులుగా అభివృద్ధి చేయాలని, కబడ్డీ, షటిల్, టెన్నిస్ కోర్టులను ఏర్పాటు చేసి పిల్లలకు క్రీడల్లో శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్కూల్ గ్రౌండ్స్‌ను సక్రమంగా మెయింటైన్ చేసి విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. మౌలిక సదుపాయాల పరంగా అవసరమైన చోట బస్ షెల్టర్ స్థానంలో రోడ్డు నిర్మాణం, పబ్లిక్ వాష్‌రూమ్స్ నిర్మాణం వంటి అంశాలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చల్ల నరసింహారెడ్డి, బడంగ్పేట్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, తదితర మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో అకాల వర్షంతో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి



## -ఎం ఆర్ ఓ కి వినతి పత్రం అందజేసిన వైస్ చైర్పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు

గజ్వేల్:06 మే 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఇటీవల గాలి దుమారంలో నష్టపోయిన బాధితులకు ఆర్థిక సాయం ప్రభుత్వం తరపున అందేవిదంగా చూడాలని గజ్వేల్ ఎంఆర్ఓ కి స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ వైస్ చైర్పర్సన్ కళ్యాణ్కర్ పద్మాబాయి నర్సింగరావు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు నందు పయ్యావుల సూరి వృత్తి మంగలి పని చేసుకునే కుటుంబం ఆర్థికంగా చితికిపోయి కోట మైసమ్మ గుడి దగ్గర చిన్న గుడిసెలో తన కూల వృత్తి అయిన మంగలి షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడని, అనుకొని విపత్తుల మంగళవారం రాత్రి చెలరేగిన గాలీ దుమారానికి అతని షెడ్ పూర్తిగా ధ్వంసం అయినది కాబట్టి మానవత దృక్పథంతో అతనికి ప్రభుత్వం తరుపు ఆర్థిక సహాయము అందించగలరని కోరారు. రెక్కాడితే కానీ డొక్కా కాడని అతని కుటుంబానికి సాయంగా ప్రభుత్వానికి వీలైనంత త్వరగా నివేదిక పంపించి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందే విధంగా చూసి అతని జీవనోపాధిక తగిన ఆధారం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కర్ నరసింగరావు,కరీం,బాధితుడు సురేష్ పాల్గొన్నారు.



అకాల వర్షంతో షాపు కోల్పోయిన బాధితుడు

# రిటైర్మెంట్ బకాయిలపై పెన్షనర్ల ఆందోళన

**హైదరాబాద్, మే 6 (ప్రజా కలం ప్రతినిధి)**

రాష్ట్రంలో రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిల చెల్లింపుల విషయంలో స్పష్టత లేకపోవడంతో పెన్షనర్లలో తీవ్ర ఆందోళన నెలకొంది. రిటైర్మెంట్ బకాయిలను నెల రోజుల్లో ఏకమొత్తంగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు వినతి పత్రాలు సమర్పించారు.

ఇటీవల జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రాబోయే 100 రోజుల్లో రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, దానికి సంబంధించిన కట్‌ఆఫ్ తేదీపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని పెన్షనర్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు సుమారు 93 మంది పెన్షనర్లు తమకు రావలసిన బకాయిలు అందక ఆవేదనతో మరణించారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో దాదాపు 25 వేల మంది రిటైర్ కాగా, పైరవీలు లేదా కోర్టు ఆదేశాల ద్వారా కేవలం 4 వేల మందికి మాత్రమే బకాయిలు చెల్లించినట్లు తెలుస్తోంది. మిగతా 21 వేల మందికి చెల్లించాల్సిన బకాయిలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.6 వేల కోట్లు సరిపోవని వారు అభిప్రాయపడ్డారు.

100 రోజుల్లో ఏ విధంగా, ఎంత మొత్తం చెల్లిస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఇదిలా ఉండగా, హెల్త్ కార్డుల జారీ విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు. గత ఆరు నెలలుగా హెల్త్ కార్డులు ఇస్తామని చెబుతున్నప్పటికీ, ఇప్పటివరకు అమలు కాలేదని పేర్కొన్నారు. దీంతో పెన్షనర్లు వైద్య సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పెన్షనర్లు అందరూ తమకు రావలసిన బకాయిల చెల్లింపుల కోసం గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరుతూ సామూహిక విజ్ఞాపన పత్రాలు పంపుతున్నట్లు పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి రఘునందన్, సామాజిక ఉద్యమకారుడు బక్కా జడ్సన్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. పెన్షనర్లు వ్యక్తిగతంగా కూడా గవర్నర్‌కు లేఖలు పంపాలని వారు పిలుపునిచ్చారు.




**- ఇంజమూరి రఘునందన్**

పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు

సెల్: 9866102962





## మూఢనమ్మకాలపై అవగాహన.. బుద్ధుని బోధనలే శరణ్యం

### పాలెం గ్రామంలో బౌద్ధ భిక్షువు పర్యటన

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 06:

జగిత్యాల జిల్లాలోని పలు గ్రామాల్లో బుద్ధగయ నుండి వచ్చిన బౌద్ధ భిక్షువు బంతే సత్యబోధి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పంచశీల, అష్టాంగ మార్గాలపై అవగాహన కల్పిస్తూ, మూఢనమ్మకాలను వీడాలని పిలుపునిచ్చారు. అనంతరం పాలెం గ్రామ నూతన సర్పంచ్ పలిగిరి రాధా రవిని బౌద్ధ సంప్రదాయం ప్రకారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులు ఉజ్వల్ కుమార్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా




బుధవారం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు నాయకులు సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు తోటకూర



వజ్రేష్ యాదవ్, డిసిసి మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టిపిసిసి ప్రొటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలియాదవ్, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, మాజీ కార్పొరేటర్లు, సర్పంచ్లు, అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు భారీఎత్తున పాల్గొన్నారు.

# కరుణ హృదయుడు మహేష్ కుమార్

### చేసిన సేవలకు మూడు జాతీయ అవార్డులు అందుకున్న ట్రస్ట్ చైర్మన్.
### ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు.
### ట్రస్ట్ ఏర్పాటు చేసి మూడు వసంతాలు పూర్తిచేసి నాల్గో వసంతంలోకి అడుగులు.




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 06:

అనాధలను ఆదుకునే తత్వం. పేదలను ప్రేమించే గుణం. నిరాశ్రయులకు నీడగా నిలిచే మనస్తత్వం. అభాగ్యులను ఆదరించే వ్యక్తిత్వం ఆయన తత్వం. తనకోసం బ్రతకడం కాదు. ఇతరుల కోసం బతకడంలో జీవన పరమార్థం దాగుందనే సత్యం తెలుసుకుని "మానవసేవయే మాధవ సేవ" అని తెలుసుకొని సంపాదించడానికి సవ లక్ష మార్గాలు ఉన్నప్పటికీ అన్ని వదిలి తన ప్రాంతా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో కరుణ ట్రస్ట్ సంస్థను స్థాపించి తనదైన శైలిలో పేదలకు, అనాధలకు, దివ్యాంగులకు, పేద విద్యార్థులకు సేవలు అందిస్తున్నారు. అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పదని తెలుసుకొని వీధుల్లో బస్టాండ్ లో ప్రాంతాల్లో ఉండే అనాధలకు పేదలకు ప్రతివారం లో 80 నుండి 100 మంది వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ట్రస్ట్ ఏర్పాటు చేసిన మూడు సంవత్సరాల లో ఇప్పటివరకు 2852 మంది పేదలకు బట్టలు పంపిణీ చేశారు. 1562 మంది పాఠశాల విద్యార్థులకు బ్యాగులు,వాటర్ బాటిళ్లు, నోట్ బుక్స్ పుస్తకాలు తదితర విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడం జరిగింది. అలాగే పలు గ్రామాల్లో ఉచితంగా కంటి వైద్య శిబిరాలు, షుగర్, బీ పీ, రక్త పరీక్షల శిబిరాలను నిర్వహించి మందులు సైతం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం వేసవిలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తు క్రియేటివిటీ పెంచడానికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

"సేవలో మూడు జాతీయ అవార్డులు"

మానవసేవయే మాధవసేవాని తెలుసుకున్న మహేష్ కుమార్ భార్య మౌనమి తో కలిసి తల్లిదండ్రుల రుణం తీర్చుకునేదూకు కన్నవారి



పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మదిలో మెదిలిన ఆలోచన మన భార్య మౌనమితో పంచుకున్నారు. ఇరువురు కలిసి తన తల్లి పేరు కరుణ కావడంతో అమ్మ పేరు మీద కరుణ ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవ కార్యక్రమాలు నిర్వహింస్తున్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమాలకు

1) 2024 లో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో తెలంగాణ పరిషత్ కళాభవనలో భారత్ సేవ పురస్కార్ అవార్డుతో సత్కరించి.

2). 2025 సంవత్సరంలో గ్లోబల్ ఐకాన్ అవార్డు అందుకోవడం జరిగింది.

3). 2026 లో సేవ రత్న అవార్డు తీసుకోవడం జరిగింది.

భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు

తుమ్మల మహేష్ కుమార్ కరుణ ట్రస్ట్ చైర్మన్

పేదవారిని చూసిన, అనాధ అగుపించిన వారిని అదుకోవడానికి కరుణ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని ట్రస్ట్ చైర్మన్ మహేష్ కుమార్ అన్నారు. భవిష్యత్తులో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనాధ వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేసి సేవలందిస్తామని తెలియజేశారు.



## కొంపల్లి డిప్యూటీ కమిషనర్ లావణ్య సమస్యలపై స్పందించండి:గుబ్బల లక్ష్మీనారాయణ

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) చెట్ల కొమ్మలు తొలగించాలని కమిషనర్ ని గుబ్బల లక్ష్మీనారాయణ ఆలూరి వెంకట శేషచారి కోరారు. బుధవారం కొంపల్లిలోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఇటీవల డిప్యూటీ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన లావణ్యని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అదేవిధంగా ప్రస్తుతం పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని శానిటేషన్ సమస్య తీవ్రంగా లోపించిందని, రోడ్లు బాగా డామేజ్ అయ్యాయి. ఆ ప్రాంతం త్వరలో పర్యటించి సమస్యలు పరిష్కారం చేయాలని కొన్ని సమస్యలపై వారిని విజ్ఞప్తి చేశారు. కాలనీ వాసి ప్రకాష్ రావు ఫిర్యాదు మేరకు చెట్ల కొమ్మలు నరికి ఎక్కడకక్కడ ఇష్టానుసారంగా పడవేయటం అధికారులు ఎవరు పట్టించుకోకుండా ఉండడంపై మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి, గుబ్బల లక్ష్మీనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళవలసి వస్తుందని చెప్పారు. త్వరలో శానిటేషన్ పై పర్యటిస్తానని ఉప కమిషనర్ లావణ్య హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో జనప్రియ అపార్ట్మెంట్స్ ఏ బ్లాక్ అధ్యక్షుడు రమేష్, గోవిందస్వామి, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్ల ని మర్యాదపూర్వకంగా కలిసిన సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్

మహేశ్వరం, మే 06,(ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్ల ని రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ కలవడం జరిగింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర హోంగార్డ్ శాఖ మంత్రి సివిల్ డిఫెన్స్ శాఖ మంత్రి జైళ్ల శాఖ మంత్రి ధరంవీర్ ప్రజాపతి వారితోపాటు నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి, జాపాల భావన సుధాకర్ మాజీ కౌన్సిలర్ తుక్కుగూడ, కాసుల సురేష్ సిరిగిరిపురం మాజీ సర్పంచ్, జాపాల పూజ హరిబాబు బేగంపేట్ సర్పంచ్, దోనాదుల మహేష్ బొడ్డుపల్లి రవి, ఎగిరిశెట్టి రాజు జాపాల ఈశ్వర్ కుమ్మరి నరేష్ బాచుపల్లి ఉపసర్పంచ్, రావులకోలు నరేష్, శ్రీశైలం ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# తేయూ భూములను తిరిగి రప్పించుటకై వీసీ కృషి చేయాలి

## టివీసీకి విద్యార్థి సంఘాల డిమాండ్




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 06:

వ్యవసాయ కళాశాలకు కేటాయించిన, తెలంగాణ యూనివర్సిటీకి చెందిన 100 ఎకరాల భూమి బదలాయింపును వెంటనే వెనక్కి రప్పించుటకై కృషి చేయాలని, డిమాండ్ చేస్తూ PDSU, SFI, NSUI, AIPSU విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ యాదగిరి రావు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి. డి ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.అనిల్ కుమార్ , ఏఐపీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అనిల్ లు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ కళాశాలను మంజూరు చేయడంతో చాలా సంతోషకరమన్నారు. అయితే ఈ వ్యవసాయ కళాశాలకు తెలంగాణ యూనివర్సిటీకి చెందిన 100 ఎకరాల భూమిని కేటాయించి, బదలాయింపులు చేయడం అన్యాయమన్నారు. ఆదర్శ వ్యవసాయ పద్ధతులలో నిజామాబాద్ జిల్లాకు దేశంలోనే ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నదనీ, సంప్రదాయ పంటలే కాకుండా వాణిజ్య పంటలు ఆధునిక పద్ధతుల్లో పండిస్తూ జిల్లా రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ కళాశాలతో మరిన్ని పరిశోధనలు, సౌకర్యాలు జిల్లా రైతాంగానికే కాకుండా చుట్టుపక్కల జిల్లాల రైతాంగానికి ఉపయోగపడతాయన్నారు. కానీ ఈ కళాశాలను తెలంగాణ యూనివర్సిటీలో నెలకొల్పడం అంటే రెండింటి వెనుకబాటుకు ప్రభుత్వమే కుట్రలు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి ఇప్పటికీ ఇంకా సమర్థవంతమైన భవన సదుపాయాలు, ఇతర సౌకర్యాలు కల్పించబడలేదన్నారు. యూనివర్సిటీ అనుబంధంగా మరిన్ని కొత్త కోర్సులు రావలసిన అవసరం ఉన్నదన్నారు. అందుకు ఇంకా భవనాలు నిర్మాణం కావలసి ఉంటుందన్నారు. ఇప్పటికే ఇక్కడ నీటి సదుపాయం కూడా అంతంత మాత్రంగానే ఉందనీ, యూనివర్సిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. అందుకు ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలన్నారు. వ్యవసాయ కళాశాల తెలంగాణ యూనివర్సిటీ అనుబంధ కాలేజీ కాదనీ, వ్యవసాయ కళాశాల పరిధి పెరిగే అవకాశం ఉన్నదన్నారు. భవిష్యత్తులో ప్రయోగాత్మక పంటలు పండించడం, పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. అందుకు సమర్థంగా నీటి సదుపాయం, భూమి సదుపాయం, ఇతర వనరుల సదుపాయం అవసరమన్నారు. ఇవేవీ తెలంగాణ యూనివర్సిటీలో సమృద్ధిగా లేవన్నారు. రెండు విభిన్నమైన యూనివర్సిటీలను ఒకే ప్రాంగణంలో నిర్వహించడం రెండింటి అభివృద్ధికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. వ్యవసాయ కళాశాలకు జాతీయ రహదారికి ఆనుకుని, జక్రాన్ పల్లి మండల పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. వ్యవసాయ కళాశాలలతో ఈ ప్రాంతమంతా భవిష్యత్తులో ఎడ్యుకేషన్ హబ్ గా మారే అవకాశం పుష్కలంగా ఉందన్నారు. కావున తెలంగాణ యూనివర్సిటీ భూములను వ్యవసాయ కళాశాలకు బదలాయింపు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, వ్యవసాయ కళాశాలకు యూనివర్సిటీ భూములు కాకుండా ప్రత్యేకంగా ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ విషయమై పున: పరిశీలన చేయకపోతే జిల్లా విద్యార్థులను, ప్రజలను, రైతులను ఐక్యం చేసి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ విగ్నేష్, ఎన్ఎస్ యు.ఐ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు శ్రీశైలం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మీర్పేట్ ప్రభుత్వ మైదానంలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ఘనంగా ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రా రెడ్డి

మహేశ్వరం, మే 06, (ప్రజా కలం)


తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక (99 డేస్ యాక్షన్ ప్లాన్) లో భాగంగా జిహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్–16 డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య ఆధ్వర్యంలో ప్రశాంతి హిల్స్ డివిజన్–58 లోని మీర్పేట్ ప్రభుత్వ మైదానంలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయ మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రా రెడ్డి, చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులు క్రీడాకారులు, కోచ్‌లతో ఆత్మీయంగా ముచ్చటించి, క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించారు. అలాగే మైదానంలోని క్రీడా సదుపాయాలను పరిశీలించి, వసతుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. సమాజంలో ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్‌లో కబడ్డీ, క్రికెట్, కరాటే, ఖోఖో తదితర క్రీడా విభాగాల్లో శిక్షణ అందించబడుతుంది. అనుభవజ్ఞులైన కోచ్‌ల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతూ, విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించబడుతోందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ సంతోష్, డా.ప్రవీణ్, గంగాప్రసాద్, హరీష్, సౌజన్య , ఇతర అధికారులు, కోచ్‌లు, విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై చర్యల్లో పక్షపాతం ఎందుకు? --ఆకుల సతీష్



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బాచుపల్లి మండలం పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 454లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి సుమారు 300 గజాలను రోడ్డుగా వినియోగిస్తున్న ఆకృతి కన్స్ట్రక్షన్‌పై ఇప్పటి వరకు క్రిమినల్ కేసు నమోదు చేయకపోవడం, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, సర్వే నెంబర్ 83గా చూపిస్తూ అస్ట లుమియా స్కూల్ నిర్మాణానికి అనుమతులు తీసుకున్నప్పటికీ, వాస్తవానికి సర్వే నెంబర్ 82లోని సుమారు 20 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేపట్టారని తెలిపారు. దీనిపై అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. పక్కనే ఉన్న మరో ఆక్రమణపై మాత్రం వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసిన అధికారులు, ఆకృతి కన్స్ట్రక్షన్ విషయంలో ఎందుకు వ్యవహరించడం లేదని ప్రశ్నించారు. రాజకీయ మరియు ఆర్థిక అండదండలు ఉన్నవారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 454 మొత్తానికి ఫెన్సింగ్ వేయాలని రెవెన్యూ అధికారులు జనవరిలో హైడ్రాకు లేఖ రాసినప్పటికీ, ఇప్పటి వరకు ఫెన్సింగ్ పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. ఇదే విధంగా, సర్వే నెంబర్ 83లో 2700 గజాల్లో స్కూల్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని, సర్వే నెంబర్ 82లో సుమారు 2200 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం పూర్తి చేసి స్కూల్ ప్రారంభించారని ఆరోపించారు. అప్పటి ఎమ్మార్వో పూల్ సింగ్, మున్సిపల్ అధికారుల సహకారంతోనే ఈ అక్రమ నిర్మాణం పూర్తయిందని ఆయన ఆరోపించారు. ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు ఫిబ్రవరిలో నోటీసులు ఇచ్చినా, ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యమన్నారు.

ఈ నేపథ్యంలో, అక్రమార్కులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజా అవసరాలకు వినియోగించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, పాండు, ఎల్ల స్వామి, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.



## లిఫీ నియంత్రణ పై సీఎం రేవంత్ కు

# చిత్త శుద్ధి లేదు

### - టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ధ్వజం
### - ప్రభుత్వం స్పందించకుంటే,కలెక్టరేట్ల ముట్టడి
### - ఫీ రియాంబర్స్ మెంట్ కు మంగళం



హైదరాబాద్: మే 6: ప్రజా కలం ప్రతినిధి

రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో హైదరాబాద్ పేరెంట్స్ అసోసియేషన్ నిర్వహించిన నాణ్యమైన విద్య – ఫీజుల నియంత్రణ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. విద్యాశాఖ బాధ్యతలు ముఖ్యమంత్రే కలిగి ఉండటం రాష్ట్ర ప్రజల దురదృష్టమని, ఫీజుల నియంత్రణపై ఈ నెలలోనే ప్రభుత్వం కఠినమైన చట్టం తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని విద్యాసంస్థలు 50 నుండి 120 శాతం వరకు ఫీజులు పెంచుతుంటే, వాటిని నియంత్రించాల్సిన ముఖ్యమంత్రి ప్రైవేట్ సంస్థల ప్రారంభోత్సవాల్లో పాల్గొనడం శోచనీయమని విమర్శించారు. మే నెల రాగానే ఫీజుల భయం తల్లిదండ్రులకు పీడకలగా మారిందని, వెంటనే పెంచిన ఫీజులను రద్దు చేస్తూ జీవో జారీ చేయాలని హెచ్చరించారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీవో నెం.7 ద్వారా ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి మంగళం పాడే కుట్ర జరుగుతోందని కవిత ఆరోపించారు. లబ్ధిదారుల ఖాతాల్లో నగదు వేస్తామనే సాకుతో పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని, పెండింగ్ లో ఉన్న 11 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానం వల్ల ముఖ్యంగా విద్యార్థినుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్ పీఎస్)లో జరుగుతున్న అవినీతిపై ఆమె స్పందిస్తూ, ప్రభుత్వ భూమిలో ఉంటూ భారీగా ఫీజులు పెంచడంపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అక్కడ కొందరు భూకబ్జాలకు పాల్పడుతున్నారని,పద్నాలుగేళ్లుగా తిష్టవేసిన వారిపై విచారణ జరిపించాలని కోరారు.

తెలంగాణ సాధనలో 1200 మంది అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం అందించడమే తమ పార్టీ ఏకైక లక్ష్యమని కవిత ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఫీజుల నియంత్రణ కమిషన్ నివేదికపై అడుగు ముందుకు వేయలేదని, తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే ప్రైవేట్ సంస్థల్లోనూ పేదలకు ఉచిత సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. తాను చెప్పిన మాట తప్పితే అమరవీరుల స్థూపం వద్ద రాళ్లతో కొట్టవచ్చని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ నెలలో చట్టం రాకపోతే రాజకీయ పార్టీలను ఏకం చేసి కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు.



# నేడు ప్రధానమంత్రి సోలార్ కుసుమ్ యోజన పథకంపై అవగాహన

వలిగొండ మే 6 ప్రజాకలం:నేడు మండలంలోని వెల్వర్తి గ్రామంలోని రైతు వేదికలో ప్రధాన మంత్రి సోలార్ కుసుమ్ యోజన పథకంపై ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మోడల్ సోలార్ విలేజ్ ప్రధాన మంత్రి కుసుమ్ కార్యక్రమంపై ప్రజా ప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్శాఖ ఏఈ జే. నరసింహ బుధవారం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు వెల్వర్తి రైతు వేదికలో మోడల్ సోలార్ విలేజ్ ప్రదాన మంత్రి కుసుమ్ పథకంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్లకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్లు ఈ అవగాహన సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని, విద్యుత్శాఖ ఏఈ జే. నరసింహ కోరారు.






Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com